కర్నూలు | నంద్యాల
వార్త
17 మార్చి , 2024 ఆదివారం పేజీలు 4

పొట్టి శ్రీరాములు జయంతిని అధికారికంగా నిర్వహించకపోవడం బాధకరం

కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టీజీ భరత్

కర్నూలు న్యూసిటి, మార్చి 16, ప్రభాతవార్తః
అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధకరమని కర్నూలు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నగరం లోని చిన్న అమ్మవారి శాల వద్ద ఉన్న విగ్రహానికి టీజీ భరత్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు కృషి, త్యాగం వల్లే తెలుగు మాట్లాడే వారంతా కలిసి ఉన్నామన్నారు. ఆయన ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం జన్మించిన మహానీయుడన్నారు. ఈయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలన్నారు. అధికారంలోకి వచ్చాక 58 అడుగుల విగ్రహం ఏర్పాటుతో పాటు గన్నవరం విమానాశ్రయానికి పొట్టి శ్రీరాములు పేరు పెట్టే విధంగా పార్టీ అధినేతతో చర్చిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వంలో పొట్టి శ్రీరాములుకు సముచిత గౌరవం కల్పిస్తామన్నారు. ఈకార్యక్రమలో

పొట్టి శ్రీపొట్టి శ్రీరాములు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు శేషగిరి శెట్టి, విఠలశెట్టి, మురళీ నాగ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పాత కాపులే.. రణరంగంలోకి..!

- మారింది ఒక్క ఎస్సీ రిజర్వు నియోజక వర్గమే
- ఆరుస్థానాల్లో రెండు పార్టీలో పాతమొఖాలే
- రెండు పార్టీలకు లైఫ్ అండ్ డెత్ సమస్యనే?

రాష్ట్రంలో ఎన్నికల కురుక్షేత్రానికి అభ్యర్థులను మార్పులు చేర్పులంటూ రెండు పార్టీలు నానా హంగామా చేసి చివరకు అందరూ పాతకాపులే కనిపించేవిదంగా చేశాయి.ఒక్క ఎస్సీలనియోజకవర్గాల్లో యంపి స్థానాల్లో మాత్రం ఒకరు లేక ఇద్దరు అభ్యర్థులు మారారని చెప్పవచ్చు.రాష్ట్రంలో అధికార పార్టీ అభ్యర్థులు గుణగణాలు, ఐప్యాక్ టీం సర్వే అలాగే ప్రజల్లో మంచి పేరు లేదని అందుకే చాలామందిని మరుస్తున్నామంటూ నానా రభస హంగామా చేసింది. తీరి చూస్తేజిల్లా ఏ ఒక్క నియోజక వర్గానికి మార్పు లేదు..! కానిఒక్క ఎస్సీ నియోజక వర్గాన్ని మాత్రం బలి చేశారనే విమర్శలు ఉన్నాయి.

నంద్యాల, మార్చి 17, ప్రభాతవార్త ప్రతినిధి:
ముఖ్యంగా జిల్లా కేంద్రమైన నంద్యాలలో వైసిపి తెలుగు దేశం అభ్యర్థుల కోసం జల్లెడ పడుతున్నామని చాలా పెద్దప్రచారమే చేశారు తెలుగు దేశం అభ్యర్థిని ఇంచార్జిగా నియమించి ఫరూక్‌ను కాదని తిరిగి బ్రహ్మన్నకే అంటు అలాగే పొత్తులో బాగంగా బిజేపికి సంబందించిన అబిరుచికి ఇస్తున్నారని ప్రచారాలు సాగాయి అలాగే వైసిపిలో స్థానికేతరు లంటూ పెద్ద చర్చ దర్నాలు పత్రికా ప్రకటనలు వచ్చాయి. శిల్పారవికి కాదని హబీబుల్లా, నైమాన్, ఎమ్మెల్సీ ఇస్సాకు భాషకు అంటు నానా హంగామేనే చేశారు కాని చివరికు పాత కాపు అయిన రవికే సీటు దక్కింది.ఇక ప్యాక్షన్ గడ్డ అయిన అళ్లగడ్డలో నానికి ఈడపా టికెట్టు లేదని అయన సోదరి ఇస్తున్నారని అలాగే పోచాకు యంపి టికెట్టు లేదు.కొడలుకు అళ్లగడ్డ సీటు అంటు ప్రచారము సాగింది. అలాగే నానికి తాడేపల్లె నుండి పిలుపు రావడముతో అక్కడి క్లాసు ముగించిన పిదప ఎట్టకేలకు నానినే వరించింది.ఇక తెలుగు దేశంలో అఖిలప్రియకు సీటు లేదని ఎవికి.అలాగే భూమా కిశోరురెడ్డికి అంటు, అలాగే భూమా తనయుడు భూమామ విఖ్యాత అంటు, ఒకానోక దశలో జనసేనకు కేటాయిస్తున్నారని జోరుగా ప్రచారము సాగగా రాకదలిరా తో భూమా అఖిల ప్రియ సత్తా చాటగా సీటు అమెనే వరించింది.ఇక అత్మకూరు నియోజక వర్గంలో వైసిపి సీటు శిల్పాకు లేదని అది బుడ్డాశేషారెడ్డి,అలాగే బైరెడ్డి సిద్దార్థరెడ్డి అంటు ప్రచారం సాగుతున్న నేపద్యంలో తాడేపల్లె నుండి పిలుపు రావడము పరిస్థితులు చక్కబడ్డాయి ఇక తెలుగు దేశంలో బుడ్డా రాజన్ననుకాదని ఏరాసుకు ఇస్తారని ప్రచారము సాగిన చివరకు రాజశేఖరరెడ్డినే వరించింది.ఇక పాణ్యంలో వైసిపి టికెట్టు కోసం సిద్దార్ధ చివరికి వరకు ప్రయత్నము చేశాడనే వాదనులు ఉన్నాయి

● వివరాలు 2లో

ఎగువ అహోబిలం క్షేత్రంలో అత్యంత వైభవంగా.. ధ్వజారోహణ మహోత్సవం

ఆళ్లగడ్డ, మార్చి 16, ప్రభాతవార్తః
దేశంలోనే ప్రసిద్ధి గాంచిన వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం ధ్వజారోహణంతో అత్యంత వైభవంగా కన్నుల పండువగా వేదపండితుల మంత్రోశ్చరణల మధ్య భక్తుల గోవిందనామస్మరణలతో ప్రారంభమయ్యాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలకు అష్టదిక్పాలకులతో పాటు 33 కోట్ల దేవతలకు తెల్లటి వస్త్రంపై గరత్‌మంతుని చిత్రపటంతో ఆహ్వానిస్తు ధ్వజస్థంభంపై పతాకాన్ని వేదపండితులు, అర్చకస్వాములు ఎగురవేశారు. శనివారం ఉదయం ధ్వజారోహణతో శ్రీలక్ష్మీ నంసింహస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం శ్రీఅహోబిల నరసింహస్వామి శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు నవకలశ పంచామృతాభిషేకంను అర్చక స్వాములు నిర్వహించారు. అనంతరం బేరి పూజ నిర్వహించారు. రాత్రి శ్రీజ్వాలా నంసింహవాహనంపై మాడావిధుల్లో మంగళవా యిధ్యాల మధ్య ఊరేగారు. రెండు కొండల మధ్య పండు వెన్నెల్లో నల్లమల అడవిలో...

2లో

ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

నందికొట్కూరు,మార్చి 16,ప్రభాతవార్త: ఆంధ్రులకు ప్రాంత భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన అమరజీవి పొట్టిశ్రీరాములు 123వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం అల్లూరు రోడ్డు సెంటర్‌లో ఉన్న శ్రీరాములు విగ్రహానికి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి, నియోజకవర్గం వైకాపా అసెంబ్లీ అభ్యర్థి డ.దారా సుధీర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు పొట్టి శ్రీరాములు ఆంధ్రరష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించి ఆంధ్రులకు ప్రాంత భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడైన మహాపురుషడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి.సుధాకర్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నాగ సత్యనారాయణ,ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు వి.ఆర్.శ్రీను, అలువాల రాంమూర్తి, నాగేశ్వరరావు, సుబ్రమణ్యం, పార్థసారధి, శ్రీను, కౌన్సిలర్లు, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా.. నియమావళి ప్రారంభం..!

: ప్రబుత్వ పథకాలకు సంబంధించిన ప్రచారాల తీసివేత
: ఎన్నికల షెడ్యూల్‌పై జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, ఎస్పీ ప్రెస్‌మీట్

కర్నూలు, మార్చి 16, ప్రభాతవార్త :
ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు, ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ తో కలిసి ఎన్నికల షెడ్యూల్‌పై జిల్లా కలెక్టర్ డా.జి.సృజన జాయింట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ శాసనసభకు, పార్లమెంట్ కు జరగబోయే ఎన్నికలకు సంబందించిన ఎన్నికల షెడ్యూల్ ఈరోజు అనౌన్స్ చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఏప్రిల్ 18వ తేదీన ఇవ్వనున్నారని, ఆ రోజు నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, ఏప్రిల్ 25 వ తేది నామినేషన్లు స్వీకరించడానికి చివరి తేదీ అని, ఏప్రిల్ 26వ తేదీన స్క్రూటినీ చేయడం జరుగుతుందన్నారు... ఏప్రిల్ 29 వ తేది నామినేషన్లు ఉపసంహరణ కు చివరి తేదీ అని తెలిపారు.. మే 13 వ తేదీన పోలింగ్ తేది కాగా, జూన్ 4వ తేదీన కౌంటింగ్ చేయడం జరుగుతుందన్నారు.. ఎన్నికల అనౌన్స్మెంట్ జరిగిన సమయం నుండి అంటే ఈరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందన్నారు. రానున్న 24 గంటల్లో అనగా రేపు మధ్యాహ్నం 3 గంటలకు అన్ని ప్రబుత్వ కార్యాలయాలలో, ప్రబుత్వ వసతి గృహాలలో, వివిధ అసోసియేషన్లలో, ఉన్న వివిధ రకాల పథకాలకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలు, హోర్డింగ్, బ్యానర్, ఫ్లాగ్, ఫోటో లు అన్నిటిని తీసివేయాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాలైనటువంటి బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో, రైల్వే బ్రిడ్జిల వద్ద, ప్రబుత్వ బస్సులు, ఎలక్ట్రిక్ పోల్స్, మున్సిపల్ సమావేశ స్థలాల్లో అనధికార రాజకీయ ప్రకటనలు లాంటి గోడ రాతలతో సహా, పోస్టర్లను 48 గంటలకు తీసివేసి మోడల్ ప్రవర్తనా నియమావళిని అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటి నుండి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా లలో అడ్వర్టైజ్మెంట్లను ప్రబుత్వ ఖర్చుతో ప్రసారం చేయకూడదన్నారు. ప్రసారం చేస్తే రాజకీయ పార్టీ లేదా అభ్యర్థి వ్యయం కింద పరిగణించడం జరుగుతుందన్నారు.

● వివరాలు 2లో

ఓటు మీ 'ఆయుదం'..!

: డోన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం
: 150 కెమరాలతో పట్టణంపై అనునిత్యం 'నిఘా'
: బాగా ఆలోచించండి... మీ ఓటు..మీ ఇష్టం...
: మీరువేసే ఓటు విలువను మీరే లెక్కించుకోండి
: ఎందుకోసం ఓటువేస్తున్నామో ఆలోచించండి...
: మొక్కుబడిగా 'ఓటు'వేసి విలువను చేజార్చుకోవద్దు..
: 'మంచి-చెడు'లను బేరీజు చేసుకోండని హితవు...
: మీ ఓటు ఒక మంచి 'మార్పు'కు నాంది కావాలి..
: మీ ఓటు-మా మాట ప్రోగ్రాంలో మంత్రి బుగ్గన

డోన్, మార్చి 16, ప్రభాతవార్త :
వేసే ప్రతి ఓటు సమాజంలో జరిగే మార్పుకు నాంది కావాలన్నారు. ఓట్లు వచ్చాయికదా అంటూ ఏదో మొక్కుబడిగా ఓటువేసే పద్ధతికి స్వస్తి చెప్పాలంటూ హితవు చెప్పారు. ప్రతి ఒక్కరు కుటుంబసభ్యులతో కలసి ఓటువేసేముందు మంచి చెడులను, తమ ఓటుతో కలిగే మార్పును, ప్రయో జనాన్ని బేరీజు చేసుకోవాలన్నారు. ఇంటిలో జరిగే కార్యానికి లెక్కేసినట్లుగా వేసే ఓటుతో జరిగే కార్యా లను వేళ్ళపై లెక్కలు వేయాలన్నారు. ఎదుకోసం ఓటు వేస్తున్నాం..ఎందుకు మానకు ఓటుహక్కు ఇచ్చారు.. ఈ ఓటుతో మనం ఎటువంటి ప్రతి నిధిని ఎన్నుకోవాలి.. ఆ ప్రతినిధితో మనకు, మన ప్రాంతానికి ఏమైనా ప్రయోజనం కలుగుతుందా... మేలు చేసే సామర్థ్యం ఆ ప్రతినిధికి వుండా అన్నది బేరీజు చేసుకోవాలన్నారు. మన సమస్యలను , మన ప్రాంతానికి మేలు చేయాలన్న తపన మనం ఓటువేసే ప్రతినిధిగా వుందా లేదా అన్నది కూడా పోటీలో వున్న వారందరి గురించి వాకాబు చేసుకుని విచారించుకోవాలన్నారు. ఎవరివల్ల మేలు జరుగుతుందో తెలుసుకుని ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. అప్పుడే ఓటుకు విలువ వస్తుందని లేదంటే ప్రయోజనం లేకుండా పోతుందన్నారు. ఎవరు ఎవరిపై బలవంతం చేయాల్సిన అవసరం లేదని మీ ఓటు మీ చేతుల్లోనే వుంటుందని మీరు ఏది మంచిదని భావిస్తే దానిపై మీ వజ్రాయుదంలాంటి ఓటుహక్కుతో వినియోగించవచ్చని చెప్పారు. ఒక్కటి మాత్రం చెప్పగలనని మీ ఓటు ఎప్పుడు మంచి చేసేవారివైపు ఉండాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతో విలువైనదని ఏదో మొక్కుబడిగా ఓటును వినియోగించుకోరాదంటూ రాష్ట్ర మంత్రి బుగ్గన రాజారెడ్డి ఓటు హక్కుపై క్లాస్ ఇచ్చారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం కమాండ్ కంట్రోల్ పాయింట్‌ను మంత్రి బుగ్గన ప్రారంభించారు. అనంతరం వైకాపా కార్యాలయం లో 'మీ ఓటు-మా మాట' ప్రోగ్రాంలో బుగ్గన పాల్గొని ఓటుహక్కుపై సుదీర్ఘంగా మాట్లాడారు.

ఇక పట్టణమంతటా 150 కెమరాలతో 'నిఘా'
మున్సిపల్ కార్యాలయంలో పోలీస్‌శాఖ ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను మంత్రి బుగ్గన ప్రారంభించారు. రూ.6లక్షలతో ఏర్పాటైన సిసిసిలకు సంబందించిన ఎల్ఇడి స్క్రీన్‌లను ఆయన మౌస్‌ద్వారా స్విచ్‌ఆన్ చేసారు

2లో



శ్రీమఠంలో ఘనంగా శ్రీ రాఘవేంద్రస్వామి వర్ధంతి(జన్మదిన) వేడుకలు

- టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ
- శ్రీమఠం ప్రాకారంలో మహా రథోత్సవం
- స్వామివారికి నాదహోర సేవ
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

మంత్రాలయం,మార్చి 16,ప్రభాతవార్త: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో స్వామివారి 429వ వర్ధంతి(జన్మదిన) వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని శ్రీమఠం పీఠాధిపతి వేకువజామునుండే స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.సుప్రభాతసేవ,నిర్మల విసర్జన సేవ,రాయర పాదపూజ,అష్టోదకం, పల్లకిసేవ తదితర పూజలు నిర్వహించారు.టిటిడి జెఈఓ వీరబ్రహ్మం ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. టిటిడి అధికారులకు పీఠాధిపతి ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.శ్రీవారి శేషవస్త్రం,ప్రసాదం స్వామివారికి సమర్పించారు.మూలరాములకు శ్రీ వైజయంతి వనమాలను సమర్పించారు.అనంతరం శ్రీమఠం ప్రాకారంలో అశేష భక్తులమధ్య ప్రాత:కాల రథోత్సవం,నవరత్న రథోత్సవాలకు మంగళహారతులిచ్చి ఊరేగించారు.మూల బృందావనానికి పంచామృతాభిషేకం చేశారు. సుమారు 350 మంది నాదహోరం ట్రస్ట్ సభ్యులతో నాదహోర సేవ చేశారు.ఈ వేడుకల్లో ఏపిను ండే కాక తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు తదితర రాష్ట్రాలనుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం

పొందారు.ఈ కార్యక్రమంలోపండిత కేసరి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత రాజా ఎస్.గిరియాచార్, ఏఏఓ మాధవశెట్టి,మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాస రావు. వెంకటేష్ జోషి,జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచారి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్‌ఓ వ్యాసరాజాచారి.ద్వారపాలక అనంత స్వామి తదితరులు పాల్గొన్నారు.

పాత కాపులే.. రణరంగంలోకి

(మొదటి పేజీ తరువాయి) : కాని పాతకాపు అయిన సీపనియర్ లీడరు కాటసాని భూపా ంరెడ్డిని దక్కింది., అలాగే తెలుగు దేశం సీటు కావాలని బైరెడ్డి పట్టు పడిన కూడా అయన కూతరుకు శబరికి యంపి స్థానము కల్పించి గౌరు చరితకే సటు ఇచ్చారు. ఇక డోన్ కోట చాలా మలుపు తిరిగింది.వైసిపిలో పోటీ లేదు కాని తెలుగు దేశం టికెట్టు విషయంలో బారీ కసరత్తు సాగింది.ఇక్కడున్న దర్మవరపు సుబ్బారెడ్డికి హ్యాండు ఇచ్చి ఏకంగా యంపి,కేంద్రము మంత్రిగా పని చేసిన కోట్ట సూర్యప్రకాశ్‌రెడ్డిని వరించింది అలాగే బనగానపల్లె తెలుగు దేశంలో ఎలాంటి గొడవ లేదు కాని వైసిపి అభ్యర్థి మార్పు ఉంటుందని రాంభూపాల్‌రెడ్డిని ఇక్కడకు పంపాలని అలాగే శ్రీశైలంలో ఉన్న శిల్పాను బనగానపల్లెకు పంపాలని చర్చ సాగింది.గాని ఎట్టకేలకు కాటసాని రామిరెడ్డినే వరించింది.,చివరకు రామిరెడ్డిగెలిస్తేనే నేను ముఖ్యమంత్రిని అవుతానని సాక్షాత్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్ చెప్పడము జరిగింది. ఇక జిల్లా ఎస్సి రిజర్వు నియోజక వర్గమైన నందికోట్కూరులో రెండు పార్టి అభ్యర్థులను మార్చాయి.పని తీరు బాగాలేని వారిని మారుస్తానని పదే పదే చెప్పిన అదికార పార్టి చివరకు పనితీరు రాష్ట్రంలోనే నెంబరు వన్‌గా ఉన్న అర్థర్‌ను పక్కన పెట్టడము పెద్ద చర్చనీయాంశముగా మారింది. జిల్లాలో ఉన్న 7 నియోజక వర్గాల్లో ఉన్న పాతవారందికి టికెట్టు కేటాయించి ఒక్క ఎస్సి అభ్యర్థికి హ్యాండ్ ఇవ్వడము రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది.

ఎగువ అహోబిలం క్షేత్రంలో అత్యంత వైభవంగా.. ధ్వజారోహణ మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి) : ప్రకృతి సౌదర్యం మధ్య భవనాశి నది ప్రాంతంలో అహోబిల నరసింహుడు సింహా వాహనంపై విహారించారు. ఈకార్యక్రమంలో అహోబిలం 46వ పీఠాధిపది శ్రీవన్ శఠగోపరంగనాథ యతీంద్ర మహదేశికన్ స్వామి వారి పర్యవేక్షణలో అత్యంతవైభవంగా నిర్వహిం చారు. ఆలయ మణియార్ సౌమ్యనారాయణ్, అహోబిలం మఠం ప్రతినిధి సంపత్, అహోబిల దేవస్థానం ప్రత్యేక అధికారి శివప్రసాద్, కమ్యూనికేషన్ అధికారి షేతురామన్, ఆలయ అర్చక స్వాములు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రారంభం..!

(మొదటి పేజీ తరువాయి) :

కర్నూలు జిల్లాలో ఫైనల్ పబ్లికేషన్ తర్వాత నుండి ఇప్పటివరకు 20, 30,377 ఓటర్లు ఉన్నారని అందులో 10,01,971 మంది పురుషులు, 10,28,096 మంది స్త్రీలు ఉన్నారని, రాష్ట్రంలోనే అత్యధిక ఓటర్లు కర్నూలు జిల్లాలో ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాల్లో 1609 మంది సర్వీస్ వైస్ ఎలక్టర్స్, 85 ఏళ్లకు పై బడిన ఓటర్లు 10,005 మంది ఓటర్లు, పి డ్యుడి ఓటర్లు 4003 మంది ఉన్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. కొన్ని టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేస్తారని, ఎన్నికల కమిషన్ వారి టోల్ ఫ్రీ నెంబర్ 1950 ఉన్నదని, కర్నూలు జిల్లాకు 1800 425 7755 టోల్ ఫ్రీ నెంబర్, 08518-220125 అనే ల్యాండ్ లైన్ నెంబర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన ఎక్కడైనా జరిగిన ట్లయితే పై తెల్పిన నంబర్లకు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు గాను 3 కంపెనీల పారామిలటరీ భద్రతా బలగాలు జిల్లాకు రావడం జరిగిందన్నారు. సదరు భద్రతా బలగాలు మూడు సబ్ డివిజనల్లలో క్యాంప్ చేస్తూ రూట్ మార్చ్, ఫ్లాగ్ మార్చ్ చేయడం జరుగుతుందన్నారు. ఎన్ఫోర్స్మెంట్ కు సంబంధించి 7 ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టు లను గుర్తించడం జరిగిందని అందులో తెలంగాణ (గద్వాల), కర్ణాటక (బళ్లారి, రాయ చూరు) మనకు సరిహద్దులుగా ఉన్నాయన్నారు. చెక్ పోస్టుల ద్వారా మద్యాన్ని నియంత్రించడానికి గాను సిసి కెమెరాల ద్వారా లైవ్ ఫీడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసుకొని పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ, మీడియా నోడల్ అధికారి వెంకట లక్ష్మమ్మ, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు

వెలుగోడు,మార్చి 16,ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని వెలుగోడు మండల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు బి.వి.సత్యనారా యణ కొనియాడారు. శనివారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు

విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. అనంతరం శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము చంద్రమౌళీ, అనుముల నాగరాజు, ఎస్.గోపాలక్రిష్ణ, ఉపేంద్ర, టి.వి.రాజు,రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 44 కేసులు పరిష్కారం

నందికొట్కూరు,మార్చి 16,ప్రభాతవార్త: స్థానిక కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో 44 కేసులు పరిష్కారం అయినట్లుగా సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి యం.ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. సిసిఐపిసిఎస్ 24, ఎక్స్‌సైజ్ శాఖ 2, యం.సి.2, ఇ.పి.జెసిజె కోర్టు 1, బ్యాంక్ కేసులు 14, రూ.8,48,510 మొత్తం

సెటిల్ అయినట్లుగా జడ్జి తెలిపారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ఎలాంటి ఖర్చులు లేకుండా రాజీ మార్గాన చేసుకోవడం మంచిదని ఆమె తెలిపారు.

ఓటు మీ 'ఆయుదం'

(మొదటి పేజీ తరువాయి) : రాత్రింపగళ్లు పట్టణంలోని ప్రధాన కూడళ్లు, రాకపోకలు సాగించే ఇన్, అవుట్‌లలో దాదాపు 150 కెమరాలను అనుసందానిస్తూ కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటుచేసినట్లు మంత్రి చెప్పారు. ఇప్పటికి 33 సిసి కమెరాలు ఏర్పాటు

చేయగా మిగిలిన కెమరాలను మంత్రి బుగ్గన సహకారంతో ఏర్పాటుచేసు్తన్నట్లు డిఎస్పీ చెప్పారు. 150 కెమరాలద్వారా మానిటరింగ్ చేసే విదంగా అత్యాదునిక సదుపాయల కేంద్రంగా సిసిసి సామర్థ్యంను పెంచుతున్నట్లు చెప్పారు. సిసి కెమరాల దృశ్యాలను ఎప్పటికప్పుడు వీక్షించ,ఏలా 4 పెద్ద ఎల్ఇడి టివిల ఏర్పాటును చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డిఎస్పీ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తతైల రాజేష్, ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లెంపల్లి రామచంద్రుడు, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జాకీర్ హుస్సేన్, కౌన్సిలర్లు వి మల్లికార్జునరెడ్డి, మహేశ్వరరెడ్డి, వైఎస్ఆర్ రఫి, కుమ్మరి రాజు, కటికె వేణు, ఆర్ట రమణ, పాలుట్ల రఘురాం, టిఇ దినేష్‌గౌడ్, పోస్ట్ ప్రసాద్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

టు మార్పుకు నాంది...'మీ ఓటు-మా మాట'లో బుగ్గన:

ఓటుహక్కు ఎంతో విలువైనదని దాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎందుకు ఉపయోగిస్తున్నామో ప్రతి ఒక్కరు తెలుసుకుని ఉపయోగించాలన్నారు. ఓటు హక్కుపై అవగాహనలేనటువంటి నిరక్షరాస్యులు, పల్లెవాసులకు నేటి యువత విడమర్చి చెప్పాలని ఇందుకోసం ప్రత్యేకంగా క్యాంపెయిన్‌లు చేయాలని ఆయన సూచించారు. ఓటువచ్చాయని ఏదో మక్కువబడిగా ఓట్లువేసే రోజులు పోవాలని ఐదేళ్ళపాటు మనకు మంచి చేసే పాలకుడిని ఎంచుకునే ఒక విలువైన రోజు వచ్చిందన్న బావన ప్రతి ఒక్కరిలో రావాలేతప్ప ఓట్లు వచ్చాయి,,, ఎవరికో ఒకరికి వేసాము...అన్న బావనను మరిచిపోవాలన్నారు. మనం వేసే ఓటుతో మన ప్రాంతం, మనం బాగుపడాలని అప్పుడే వేసే ఓటుకు విలువ వస్తుందన్నారు. మంచి చెడులను బేరీజు చేసుకున్న తర్వాతనే ఓట్లు వేయాలని ఎవరూ ఇష్టం లేనప్పుడు నోటా కూడా వుంటుందన్న విషయాన్నికూడా ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని కూడా బుగ్గన వివరించారు.

ఎల్.ఐ.సి.ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్ల పంపిణి

నందికొట్కూరు,మార్చి 16,ప్రభాతవార్త: ఈ 18నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఎల్.ఐ.సి. ఆధ్వర్యంలో కిట్లను పంపిణి చేశారు. శనివారం మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎల్.ఐ.సి.బ్రాంచి మేనేజర్ పాండురంగనాయక్ మాట్లాడుతు విద్యార్థులు కష్టపడకుండా ఇష్టంతో చదివి పరీక్షలు రాసి మంచి ఫలితాలు

సాధించాలని, ప్రధానంగా విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరు ఒక్క ఆశయంతో చదివి ఉన్నస్థాయిలో రాణించి ఊరికి మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామచంద్రుడు, ఎల్.ఐ.సి.జోనల్ క్లబ్ మెంబర్ మరియు లియాపి ప్రసిడెంట్ సగినేల స్వామిదాసు,ప్రధానోపాధ్యాయులు జుబేదా, అసిస్టెంట్ మేనేజర్ మధుసూదన్‌శెట్టి, ఉపాధ్యాయులు, స్తానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థినీలకు పది పరీక్షలపై అవగాహన

హొళగుంద,మార్చి 16,ప్రభాతవార్త : మండల కేంద్రమైన హొళగుందలోని స్థానిక కెజిబివి పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు యువనేత ఎస్‌కె గిరి పది పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది విద్యార్థులు భయపడకుండ పరీక్షలు రాయాల న్నారు. పది పరీక్షల్లో ప్రశ్నా పత్రాన్ని ఒకటికి రెండుసార్లు చదివి ముందుగా

వచ్చిన వాటికి సమాధానాలు రాయాలన్నారు. విద్యార్థినీలు బాగా చదివి పది పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి తమ పాఠశాల,తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకులకు అవకాశం ఇవ్వని పార్టీలకు ఓటమి తప్పదు

- వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్

హొళగుంద,మార్చి 16,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవర్గంలో వాల్మీకులకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వని పార్టీలకు ఓటమి తప్పదని వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లార్తి అర్జున్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన వాల్మీకి/బోయ సామాజిక వర్గం ఎన్నో ఏళ్లుగా పార్టీలకు అన్ని విధాలుగా సేవలు చేస్తున్నారన్నారు. పార్టీ జెండాలను భుజాల మీద మోసుకుని అన్ని పార్టీలలో ప్రాణాలను సైతం అర్పించడం కోసం లెక్క చేయకుండ నిసార్వర్థంగా జెండాలను పట్టుకుని కేసులను మోసుకుని నాయకులు

ఎంతమంది మారిన మేము మాత్రం మారమని పార్టీలకు కట్టు బానిసలుగా ఉన్నటువంటి మన వాల్మీకి సోదరులను మాత్రం పార్టీలు గుర్తించి ఎమ్మెల్యేగా అవకాశాలు ఇవ్వకుండ ప్రధాన పార్టీలు నట్టేట ముంచేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా మన వాల్మీకులను గుర్తించి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఆశావాహులతో జత కట్టని కోడుమూరు వైసీపీ ఇంచార్జు

- కలిసి ఉంటేనే గెలుపు సాధ్యమన్న.. జగనన్న ఆదేశం
- వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్‌కు ఎదురు ... గాలేనా..!

కోడుమూరు,మార్చి 16ః ప్రభాతవార్త ః వచ్చే ఎన్నికల్లో తామూ పోటీ చేస్తామని... ఇదే నియోజకవర్గంకు చెందిన వారమని, ప్రజా బలం ఉండడమే గాక లోకల్‌గా ఉన్నాము, మేము ప్రాతినిద్యం వహించే గ్రామాలు ఉన్నాయని.., ఈ గుర్తింపుతోనే కోడుమూరు వైసెంబ్లీ వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర గుర్తింపు సాధించుకునేందుకు కోడుమూరు అసెంబ్లీ స్థానంను ఆశించే ఆశావాహులు సంద్యే విక్రమ్ కుమార్,మాజీ శాసన సభ్యులు ఎం.మణిగాంధీ,పరిగెల మురళీక్రిష్ణ,గీతాశ్రీ,సి.హెచ్ మద్దయ్య, నియోజకవర్గ స్థాయిలోని అన్ని గ్రామాలల్లో పర్యటిస్తూ టిక్కెట్ తనకే వస్తుందనే ఆశతో ఎవరికి వారు వారిదైన శైలిలో అధిష్టానం దగ్గర వారి ప్రతిపాదనను ఉంచారు. అంతే గాక కోడుమూరు వైసీపీ శాసన సభ్యులు డాక్టర్ జరదొడ్డి సుధాకర్ గత ఐదేళ్ల వరకు ప్రభుత్వ పాలనను అలుపెరగక కుండా ప్రజల దగ్గరకు తీసుకెళ్లి ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర గుర్తింపు సాధించుకున్న విషయం తెలిసిందే. ఇలాగే గత 12 ఏళ్ల నుంచి వైసీపీ పార్టీని నమ్ముకొని నియోజకవర్గంలోని ప్రతి పల్లెను చుట్టేస్తూ ఇటు వైసీపీ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు దగ్గర అయ్యారు. అంతే గాక నిరంతరం ప్రజలతో అందుబాటులో ఉండేందుకు కాఫివిత్ కార్యక్రమంతో గ్రామాలల్లో సుడిగాలి పర్యటలను చేశారు. అదే విధంగా వైసీపీ పార్టీ బలోపేతం కోసం స్వంతంగా ఎంతో ఖర్చులు భరిస్తూ పార్టీకి ఎంతో శ్రమించారు. అలాగే నియోజకవర్గంలోని కుగ్రామంలో ఎక్కడైన కష్టం వచ్చిన కుటుంబాలకు తానున్నానని ధైర్యం ఇస్తూ వారిలో ఒకరిగా ఉంటూ వచ్చారు. అలాగే సి.హెచ్ మద్దయ్య కూడా గత ఎంతో కాలం నుంచి వైసీపీ పార్టీని అంటి పెట్టుకొని కోడుమూరు అసెంబ్లీకి ఒక్క సారి అవకాశం కల్పించాలని నేరుగా వైఎస్ కుటుంబ సభ్యులతో సత్సంబందాలు,పరిచయాలు చేసుకొని వైఎస్ కుటుంబలో ఆయన ఒకరిలా ఉన్నారని చెప్పవచ్చు. అదే విధంగా గీతాశ్రీ,మణిగాంధీ,పరిగెల మురళీక్రిష్ణలు కూడా వైసీపీ పార్టీ వెంటే ఉంటూ వచ్చే ఎన్నికలకు అవకాశం కల్పించాలని వైసీపీ అధినాయకత్వానికి విన్నపాలు అందజేశారు. అయితే వైసీపీ అధిష్టానం కోడుమూరు అసెంబ్లీ స్థానంకు వైసీపీ ఇంచార్జుగా నాన్‌లోకల్‌గా ఉండే ఆదిమూలపు సతీష్‌ని నియమించడం తెలిసిందే. దీంతో ఎంతో కాలం నుంచి వైసీపీ టిక్కెట్ ఆశించిన వారికి జగనన్న నిర్ణయంతో వారి ఆశలు నీరిగారి పోయ్యాయి. అయితే ఆశావాహులకు టిక్కెట్ రాక పోయినా ఇంత వరకు వీరిలో ఏ ఒక్కరూ కూడా వైసీపీని వీడలేదు. అయినా ఇప్పటికీ వీరంతా వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నమ్ముకొని పార్టీలోనే ఉంటూన్నారు.

అంతా కలిసి ఉంటేనే ఎన్నికల్లో విజయం సాధ్యం ః వచ్చే ఎన్నికల్లో వైసీపీ పార్టీ టిక్కెట్ కోసం ఆశించిన ఆశావాహులను కలుపుకొని ఎన్నికల ప్రచారాలకు వెళ్లాలని జగనన్న ఆదేశాలు ఇచ్చారు. అయితే ఈ ఆదేశాలను కోడుమూరు అసెంబ్లీ ఇంచార్జు ఆదిమూలపు సతీష్ పాటించడం లేదు., ఇంత వరకు వారితో జత కట్టడం లేదన్న విషయంపై ఇక్కడి ఆశావాహులంతా ఆరోపిస్తున్నారు. ఇలాగైతే వచ్చే ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్‌కు ఎదురు గాలి వీచే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.

ఘనంగా పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలు

కోడుమూరు, మార్చి 16, ప్రభాతవార్త ః

స్థానిక మేజర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో శనివారం అమరజీవి ఆంధ్రరాష్ట్ర ఆవతరణ మహనీయులు పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యరత్న పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఆంధ్రరాష్ట్రం ఆవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య,పంచాయతీ వార్డు సభ్యులు లింగమూర్తి,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు , తెలుగుదేశం పార్టీ నాయులు లింగం బాలక్రిష్ణయ్య,మయూరి రమేష్,ప్లాట్ల గంగన్న,వాటర్ మెన్స్ శేఖర్,అంజాత్,గువ్వల శ్రీను,వెంకటేశ్వర్లు,వీరన్న,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

దేవనకొండ,మార్చి 16,ప్రభాతవార్త : ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటిస్తేనే రోగాలు దరిచేరవని జిల్లా మలేరియా అధికారి నూకరాజు అన్నారు. శనివారం మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో డెంగ్యూ కేసును జిల్లా మలేరియా అధికారి నూకరాజు పరిశీలించారు. అలాగే చుట్టుపక్కల దోమలు వ్యాప్తి చెందకుండ దోమల మందును పచికారి చేయించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా అనేక వ్యాధులు వ్యాపిస్తాయని కావున దోమలు వ్యాప్తి చెందకుండ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా,సూపర్‌వైజర్ రంగస్వామి,పంచాయతీ సెక్రటరీ సుంకన్న, ఏఎన్ఎంలు,ఎంఎల్‌హెచ్‌పి,ఆశలు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా భాద్యతలు

హొళగుంద,మార్చి 16,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన హొళగుందలో జూనియర్ కళాశాల నూతన ప్రిన్సిపల్‌గా పి ప్రవీణ శనివారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కళాశాల విద్యార్థిని,విద్యార్థులపై ప్రత్యేక దృష్టి ఉంచి మంచి మార్కులు సాధించేలా చూస్తామన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. విద్యతో ఏదైనా సాధించవచ్చని విద్యార్థులు కష్టపడి కాకుండ ఇష్టపడి చదివి కళాశాల, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం కళాశాల అధ్యాపకులు శశికుమార్, రమేష్,బసయ్య, మల్లి కార్జున, రాజన్నలను శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపికి రెక్కలు ముక్కలవటము ఖాయం-బిసి

కోవెలకుంట్ల,మార్చి 17,ప్రభాతవార్త : రాష్ట్రంలో పన్నులు బాదుతూ ప్రజల రక్తం పీల్చుతున్న యామగాడు జగన్‌రెడ్డిఈ ఎన్నికల్లో వైసిపి రెక్కలు ముక్కలు వటము ఖాయమని మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి అన్నారు. శనివారము కోవెలకుంట్ల పట్టణంలోని రంగరాజు పేటలో సూపరుసిక్సు పథకాలగురించి పర్యటించారు ఈసందర్భము అక్కడున్న నాయకులు రాజశేఖరు అద్వర్యంలో బిసి ఘన స్వాగతము లబించింది. ఈసందర్భముగా బిసి మాట్లాడుతూ ఈ రోజు నుండి రాక్షస పాలనల నుండి ప్రజలకు విముక్తి అబిస్తుందని చెప్పారు. మరోక 50రోజుల్లో పూర్తి స్వేచ్ఛ లబిస్తుందన్నారు. అంధ్రప్రదేశ్ ప్రజలు జగన్ ను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారు.జగన్‌రెడ్డి ఐదేళ్ల విధ్వంస క విద్వేషపాలనతో రాష్ట్రాన్ని అన్ని విదాల నాశనము చేశారు. ఎస్సి, యస్‌టికి చెందిన 28పథకాలను బిసికి చెందిన 30 పథకాలను రద్దు చేసి వందలాదిమందిపై మారణహోమం సృష్టించిన నీపాలనకు ముగిల్పఉ పలికే సమయంల అ రోజుతో మొదలైందని చెప్పారు. ఐదేళ్ల మేనిఫెస్టోలో 30శాతము హామీలను కూడా అమలు చేయకుండా అన్ని వర్గాల వారిని వంచించిన నిన్ను శాశ్వతముగా రాజకీయా సమాది చేయడము ఖాయం జగన్‌రెడ్డికి ఓటు వేయొద్దని రక్తం పంచుకుని పుట్టిన సొంత చెల్లి చెబుతున్నారు.తాడేపల్లె ప్యాలెస్ నుంచే కాదు ఈరాష్ట్రంనుంచి కూడా ప్రజలు తరమి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని చెప్పారు. ఈ జగన్ ప్రభుత్వం పెంచిన విద్యతఖ చార్జిలు పెట్రోలు, డీజల్ మద్యం పన్నుల వల్లఒక్కొక్క కుటుంబముపైన గడిచిన ఐదుఏళ్లలోలమ5నుండి 6లక్షల బారము మోపాడని బిసి అన్నారు. అలాగే చంద్రబాబు ప్రకటించిన సూపర్ 6 పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు.

ఎన్నికల విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ

ఆదోని రూరల్,మార్చి 16,ప్రభాతవార్త : ఎన్నికల విధి నిర్వహణలో ప్రతిఒక్క అధికారి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎన్నికల అధికారి/సబ్ కలెక్టర్ శివనారాయణశర్మ పేర్కొన్నారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఎంసిసి,ఎఫ్ఎస్‌టి,ఎస్ఎస్‌టి టీంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 256పోలింగ్ కేంద్రాలలో 26మంది సెక్టర్ ఆఫీసర్లు,రూట్ ఆఫీసర్లు ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల కమీషన్ సూచించిన విధులు,భాద్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజు వారి నివేదిక అందించేలా సిబ్బందికి సూచనలు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని వారిని జిపిఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం,లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్,సర్వేలెన్ వీడియో రికార్డ్ తప్పనిసరి అని రాజకీయ పార్టీల మీటింగ్స్,బ్యానర్లు మొదలైన సామాగ్రిపై వీడియో సర్వేలైన్ టీంలు రికార్డు చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలు సీజ్ చేసిన నగదును కోర్టుకు సమర్పించాలని ఎఫ్ఐఆర్ నమోదు కాని నగదును డిస్టిక్ట గ్రీవెన్స్ సెల్

అభాగ్యురాలికి ఆపన్నహస్తం 'వైఎస్ఆర్ భీమా'

డోన్, మార్చి 16, ప్రభాతవార్త : కుటుంబానికి అండగా వుండాల్సిన యజమాని అనుకోకుండా తనువుచాలిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వం తీసుకోచ్చిన వైఎస్ఆర్ భీమా ఓ పెద్ద ఆసరాగా నిల్చి బరోసాను ఇచ్చింది. మండలంలోని బి రామదుర్గం గ్రామానికి చెందిన ఆలంకొండ రామాంజినేయులు మృతిచెందగా ఆయన భార్యకు భీమా ద్వారా తక్షణ సహాయం క్రింద ప్రభుత్వం రూ.10వేల ఆర్థిక సహాయాన్ని మంజూరుచేసింది. ఈ మేరకు ఎడ్డుపెంట సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్ కొండా సుభాషిణి రెడ్డి బాదితుడి బార్యకు 10వేల నగదును తక్షణ సహాయంగా శనివారం ఆమె ఇంటివద్దకు వెళ్లి సర్పంచ్ నాగన్న, వాటంటీర్లు, గ్రామ ప్రజల సమక్షంలో అందజేసింది. వైఎస్ఆర్ భీమా ఎంతోమంది పేదల జీవితాల్లో వెలుగులు నింపిందని సుభాషిణి చెప్పారు.

పది పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం

నంద్యాల విద్య, మార్చి 16, ప్రభావార్తః ఈనెల 18 నుంచి 30వ తేది వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు రాసే విద్యార్థులకు ఆర్టీసి బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారిణి రజియా సుల్తానా శనివారం తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో పల్లెవెలుగు, ఆర్డినరీ బస్సుల్లో విద్యార్థులు ఉచితంగా ప్రయాణం చేయవచ్చు పరీక్షలు రాసే అభ్యర్థులు బస్సులో విద్యార్థుల ఒరిజినల్ హాల్‌టిక్కెట్ కండక్టరుకు చూపించి ప్రయాణించవచ్చున్నారు. వీరి నుండి ఎలాంటి చార్జీలు వసూలుచేయకూడదు. బస్సుపాసు లేకపోయినా తన నివాస స్థలం నుంచి పరీక్షా కేంద్రం వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు పరీక్ష జరిగే తేదిల్లో, పరీక్ష జరిగే సమయాల్లో మాత్రమే ఈ అవకాశం ఉంటుందన్నారు.

ఘర్షణలకు పాల్పడితే కఠిన చర్యలు

ఆలూరు,మార్చి 16,ప్రభాతవార్త : ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎవరైనా ఘర్షణలకు పాల్పడితే అట్టివారిపై కఠిన చర్యలు తప్పవని ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ ఓబులేషులు హెచ్చరించారు. శనివారం సాయంత్రం పట్టణంలో ప్రత్యేక పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల వేల ఎవరైనా ఘర్షణలకు తావిచ్చినా,ప్రోత్సహించిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలన్నారు.

రాబోవు ఎన్నికల్లో మాలల సత్తా చాటుదాం

ఆస్పరి,మార్చి 16,ప్రభాతవార్త : రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించకపోతే వివిధ పార్టీలకు మాలల సత్తా ఏమిటో చూపుతామని మాలమహా నాడు రాష్ట్ర కార్యదర్శి పుష్పాంజలి,జిల్లా అధ్యక్షులు మహానందిలు అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక ఎస్‌సి హాస్టల్ ఆవరణలో ఆలూరు ఎంపిపి తనయుడు జట్టెప్ప గారి వీరేష్ అధ్యక్షతన మాలల మహాగర్జనను నిర్వహించారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి స్టేజి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి పుష్పాంజలి మాట్లాడుతూ మాలలకు వివిధ రాజకీయ పార్టీలు రాజకీయ ప్రాధాన్యత కల్పించి మాలల రాజ్యాధికారం కోసం ప్రతిఒక్కరు పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మాలలు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలంటే వారి పిల్లలను బాగా చదివించుకుని ఉన్నత స్థాయికి పంపాలన్నారు. అనంతరం మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 95లక్షల మంది మాల కులస్తులు ఉన్నారని 21మంది ఎమ్మెల్యేలు,ముగ్గురు ఎంపిలు ఉన్నారన్నారు. అయితే కర్నూలు జిల్లాలో మాత్రం మాలలకు సరైన గుర్తింపు లేకుండ ఆయా పార్టీలకు చెందిన నాయకులు నిర్లక్ష్యం చేస్తూ మాలలను అణగతొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాబోవు ఎన్నికల్లో మాలలంతా ఏకతాటిపైకి వచ్చి తమ సత్తా ఏమిటో నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు మండల కన్వినర్ భరత్,నాయకులు మానయ్య,వీరభద్ర,నాగరాజు, లక్ష్మినారాయణ,వెంకటరాముడు,వీరేష్,ప్రతాప్, సంజీవ్,నాగూరు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం..శ్రీ రామదేవర రథోత్సవం..

ఆదోని రూరల్,మార్చి 16,ప్రభాతవార్త : మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో వెలసిన శ్రీ రామదేవర,శ్రీ కాశీ విశ్వనాథ,శ్రీ ఆంజనేయ స్వామి 17వ రథోత్సవం కమనీయంగా సాగింది. శనివారం వేకువజామున 5.30గంటలకు ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పూజలతో పాటు గణపతి పూజ,గోపూజ, రథహోమం,హోమం,కుంకుమార్చన తదితర పూజలు చేశారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న భక్తులు నైవేద్యం తయారు చేసి స్వామి వారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవం సందర్భంగా గ్రామంలో ఎద్దుల పోటీలు నిర్వహించారు. ఆలయం ముందు పాండురంగ భజన చేశారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 5గంటలకు రథోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగలా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు రథాన్ని భక్తిశ్రద్ధలతో లాగి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 7గంటలకు రెండు కన్నడ సామాజిక నాటక ప్రదర్శన నిర్వహించారు. నేడు బరువులెత్తే పోటీలు,లంక దహనం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇన్స్పి ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు జిల్లా క్రీడాకారులు

కర్నూలు న్యూసిటి, మార్చి 16, ప్రభాతవార్తః ఈనెల 19 నుంచి 23 వరుకు వెస్ట్ బెంగాల్ హుగ్లీ ప్రాంతంలో జరగబోయే 48వ జాతీయస్థాయి సీనియర్ యోగ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా క్రీడాకారులు టిఎన్ అక్షర (21-25 విభాగంలో) ఈ ఉమేష్‌గౌడ్ (21-25 విభాగంలో) జెవి రమణమూర్తి (45 విభాగంలో), భవాని (25-30 విభాగంలో), ప్రభావతి (30-35 విభాగంలో), కురువ మనిస్వామి (బిలో 30 ప్రొఫెషనల్ విభాగంలో) ఎంపికయ్యారని రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి తెలిపారు. శనివారం అవుట్‌డోర్ స్టేడియంలో జిల్లా నుంచి ఎంపికైన క్రీడాకారులకు విద్యోలు పలికారు. ఈసందర్భంగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు జాతీయ యోగ సంఘం సభ్యులు న్యాయవాది శ్రీదర్‌రెడ్డిలు మాట్లాడుతూ వెస్ట్‌బెంగాల్‌లో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు పాల్గొని పతకాల లక్ష్యంగా రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నిరుద్యోగ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు చిన్న సుంకన్న, యోగా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న తోనే.. రైతన్నల సంక్షేమ అభివృద్ధి !

కొత్తపల్లి,మార్చి16,ప్రభాతవార్త : జగనన్న తోనే రైతన్నల సంక్షేమ అభివృద్ధి సాధ్యం అని శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి,నియోజక వర్గ సమన్వయ కర్త ధారా సుదీర్ లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో మల్టీపర్పస్ గోదాములను నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్‌రెడ్డి ఆద్వర్యంలో రిబ్బన్‌కట్ చేసి గోదాములను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పాడినప్పటి నుంచి రైతులకోసం రైతు భరోసా,పంటనష్ట పరిహారం,పంటబీమా ఆర్‌బీకే ల ద్వారా రైతులకు రసాయనిక ఎరువులు,పురుగు మందులు ఇతర వ్యవపాయ పనిముట్లు వంటివి సబ్సీడీలకు అందిస్తున్నరన్నారు.అదే తరహాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మల్టిపర్పస్ గోదాములు నిర్మించారన్నారు.కొత్తపల్లి గ్రామంలో రూ.1.10 కోట్ల వ్యయంలో మల్టీపర్పస్ గోదాములను నిర్మించడం శుభపరిణామం అన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీజేపీ,టీడీపీ,జనసేన పార్టీలు మాకుమ్మడిగా దోంగ హామిలతో ప్రజల ముందుకు వస్తున్నారని ప్రజలు వాటిని నమ్మి మోసపోవద్దన్నారు.వచ్చే ఎన్నికల్లో మళ్ళీ జగనన్న నే ముఖ్యమంత్రిగా చేసుకుంటే సంక్షేమం,అభివృద్ధి జరుగుతాయన్నారు.వైసీపీ ప్రభుత్వంలో మారుమూల ప్రాంతాల వారందరికి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సోమల సుధాకర్ రెడ్డి,వైస్ ఎంపీపీ సింగారం రంగా,వైకాపా మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి,నాగంపల్లి సొసైటి చైర్మన్ జనార్ధన్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్,సచివాలయ మండల కన్వీనర్ నాగలక్ష్మిరెడ్డి, ఎంపీటీసీలు శివన్న,బాలరాజు,సోమల స్రవంతి,అలీభాషాసర్పంచులు మశమ్మ,మారేన్న,బాలఎల్లయ్య, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య మాజి వైస్ ఎంపీపీ మాహబుబ్ భాష,కొలను భారతి చైర్మన్ బోయ వెంకటనాయుడు వైకాపా నాయకులు మాభాష,నాగంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ ఎం.రామసుబ్బారెడ్డి,నారాయణరెడ్డి ,రహంతుల్లా,మునిరంగ, రమేష్ బాబు,అచ్చిరెడ్డి,చింతమాను శ్రీనివాసులు యాదవ్,పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిపనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

వెల్దుర్తి,మార్చి16,ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలో రూ.4కోట్ల 83లక్షలతో చేపట్టిన అభివృద్ధిపనులను శనివారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి ప్రారంభించారు.మండలంలోని శ్రీరంగాపురం గ్రామం నుంచి లక్ష్మీపల్లి గ్రామానికి రూ.3.08 కోట్లతో పూర్తయిన బిటి(తారురోడ్డు)ను,టోల్‌గేట్ జాతీయరహదారి నుంచి గుంటుపల్లి గ్రామానాకి రూ.1.45కోట్లతో పూర్తి చేయిన తారురోడ్డు,జలజీవన్ మిషన్ కింద ఇంటింటి కొళాయిలను ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పల్లెను అభివృద్ధి చేసి తన భర్త చెరుకులపాడు నారాయణరెడ్డి ఆశయాలను కొనసాగిస్తానన్నారు.ఈ

కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,కంగాటి రాంమోహన్ రెడ్డి,జడ్పిటిసి దాదిపోగు సుంకన్న,గుంటుపల్లి జనార్ధన్ రెడ్డి,నరాదేవల్లి వెంకటేశ్వరరెడ్డి,ఆయా గ్రామాల వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో శ్రీసద్గురు దత్త కృపాలయం స్వామి వారి అధ్వరంలో చలివేంద్రాలు

కర్నూలు అర్బన్, మార్చి 16, ప్రభాతవార్తః కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సూపర్ స్పెషాలిటి విభాగం నందు శ్రీసద్గురు దత్త కృపాలయం స్వామి వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు చలివేంద్రాల్ని అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెడెంట్ డా.వి వెంకటరంగారెడ్డి ప్రారంభించారు. ఆసుపత్రిలో శ్రీసద్గురు దత్త కృపాలయం వారు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. గత 20 సంవత్సరాల నుండి పేషెంట్లకు ఎన్నో సేవలు అందిస్తున్నారు. అందులో ప్రతిరోజు పెషెంట్లకు మధ్యాహ్నభోజనం దాదాపు 1000 మందికి రుచికరమైన భోజనం అందిస్తున్నారు. ఆసుపత్రికి కావాల్సిన పరికరాలను కూడ వారు అందిస్తున్నారు. శ్రీసద్గురు దత్త కృపాలయం వారికి ఇలాంటి ఆలోచన రావడం చాల గొప్ప విషయమన్నారు. ఎండకాలంలో దాహర్తిని తీర్చేందుకు ముందుకు వచ్చినందుక అభినందించారు. ఈకార్యక్రమానికి సద్గురు దత్త కృపాలయం సిబ్బంది ప్రసిడెంట్ మల్లారెడ్డి, సెక్రెటరీ శ్రీదర్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

నంద్యాల, 16 మార్చి, ప్రభాతవార్త: ఈనెల 18వ తేది నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రజారవాణాధికారి రజియా సుల్తానా తెలిపారు. ఈనెల 18 నుండి 30వరకు జరిగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పల్లెవెలుగు(ఆర్డినరీ), అల్ట్రా పల్లెవెలుగు బస్సులల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని, బస్సు పాస్ లేకపోయిప్పటికి ఒరిజనల్ హాల్ టిక్కెట్‌ను కండక్టర్‌కు చూపించి నివాసస్థలం నుండి పరీక్షా కేంద్రం వరకు ఉచితంగా ప్రయాణం చేయొచ్చన్నారు. ఈ ఉచిత ప్రయాణం కేవలం పరీక్షలు జరిగే తేదీలు, సమయాల్లో మాత్రమే అనుమతించబడుతుందని ఒకవేళ ప్రభుత్వం ఏదైనా తేదీని సెలవు దినంగా ప్రకటిస్తే ఆ తేదిలో పరీక్ష ఉన్నట్లయితే బస్సుల్లో ఉచితంగా ప్రయాణానికి అనుమతిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని పదోతరగతి పరీక్షలు రాసే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజారవాణాధికారి రజియా సుల్తానా తెలిపారు.

పరీక్షా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నంద్యాల టెక్కె, 16 మార్చి, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు కేటాయించిన కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్ఎండీ.రఫీ డిమాండ్ చేశారు. నాడు-నేడు పథకం కింద వసతులతో కూడిన పాఠశాలలను తీర్చిదిద్దామని ప్రభుత్వం గొప్పలు చెబుతుందని కొన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులే లేవన్నారు. కొన్ని పరీక్షా కేంద్రాల్లో ఫ్యాన్లు లేవని, బెంచీలు చిన్న సైజులో ఉన్నాయని, అలాగే తరగతి గదుల్లో సరైన లైటింగ్ సౌకర్యం కూడా లేదని ఆరోపించారు. తక్షణమే పరీక్షా కేంద్రాల్లో లైటింగ్ సౌకర్యం, ఫ్యాన్లు ఏర్పాటు చేసి, బెంచీలపైనే విద్యార్థులు పరీక్షలు రాసేవిధంగా ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద వైద్యున్ని ఏర్పాటు చేయాలని, ఎండతీవ్రత దృష్ట్యా మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు. అలాగే జిల్లా కొన్ని విద్యాసంస్థలు ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని హాల్ టిక్కెట్లు ఇవ్వడం లేదని అటువంటి విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. హాల్ టిక్కెట్లు ఇవ్వకపోతే విద్యాసంస్థల ఎదుట ఆందోళన చేపడుతామని రఫీ పేర్కొన్నారు.

నిర్లక్ష్యం వహించిన ఎఎస్ఐ, కానిస్టేబుల్ సస్పెషన్

ఆవుకు, మార్చి 16, ప్రభాతవార్తః ఆవుకు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎఎస్ఐ సుబ్రమణ్యం, మరియు కానిస్టేబుల్ నందు నాయక్‌లను సస్పెండ్ చేస్తు ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. వివరాల్లోకి వెళ్లితేల ఆవుకు బస్టాండ్‌లో ఈనెల 4న కుమారి హత్యకు గురయిన విషయం తెలిసిందే. హత్యకు ముందు కుమారి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించి తన భర్తపై ఫిర్యాదు చేయగా పోలీసులు నిర్లక్ష్యం వహించారని కుమారి ఫిర్యాదుపై పోలీసులు స్పందించి వుంటే కుమారి ప్రాణం పోయేది కాదని బంధువులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కుమారి ఫిర్యాదుపై నిర్లక్ష్యం చేసిన ఎఎస్ఐ, కానిస్టేబుల్‌పై విచారణ చేసి సస్పెండ్ చేస్తున్నట్లు కర్నూలు డిఐజి సిహెచ్ విజయరావు ఉత్తర్వులు జారీచేశారు.

అవయవాలలో కన్ను ప్రధానం

నంద్యాల విద్య, మార్చి 16, ప్రభాతవార్త : మానవుడి శరీర అవయవాల్లో కన్ను ప్రధానమైన భాగమని వీటిని కాపాడుకో వాల్సిన అవసరం ప్రతిఒక్కరికి ఉందని ఐఎంఏ రా ష్ట్రశాఖ మాజీ అధ్యక్షులు డా.రవికృష్ణ పేర్కొన్నారు. శనివారం గ్లకోమా అవగాహన కంటి డా.విజయభాస్కర్‌రెడ్డి అధ్వర్యంలో ర్యాలీని నిర్వహించారు. ఈసందర ర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వం రాకుండా తీసుకోవాల్సిన జాగత్రలను ర్యాలీలో వివరించారు. పట్టణంలో నేత్ర వైద్యులు డాక్టర్లు విజయభాస్కర్‌రెడ్డి, లక్ష్మయ్య, రామసుబ్బారెడ్డి, క్రాంతి, సంజీవ, అమరావతి, కావ్య, జగదీష్ హరిప్రియలు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ప్రజలు గ్లకోమా వల్ల కన్ను దెబ్బతి నకుండా అంధత్వం రాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు పాల్గొన్నారు.

నడిగడ్డ వాసుల రుణం తీర్చుకుంటా : ఎమ్మెల్యే శిల్పా

నంద్యాల క్రైం, మార్చి 16, ప్రభాతవార్త : నంద్యాల ఎమ్మెల్యేగా తన విజయానికి కృషిచేసిన నడిగడ్డ ప్రాంత వాసుల రుణం తీర్చుకునే అవకాశం వచిచందని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శిల్పాసేవా సమితి అధ్వర్యంలో నడిగడ్డలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెలే్య మాట్లాడుతూ అధికంగా పేద, మధ్య తరగతి కుటుంబాలు జీవిస్తున్నాయని తాను ఎమ్మెల్యేగా అధికారంలోకి రావడానికి ఈప్రాంత వాసులు ఆ యొక్క కృషి సహకారం ఆశీర్వాదం ఎంతో ఉందన్నారు. గతంలో ఈప్రాంతంలో మినరల్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని నిర్ణయం తీసుకుంటే టిడిపి నాయకులు అడ్డుపడి చేపట్టకుండా చేశారన్నారు. అయితే నేడు అదే ప్రాంతంలో ఉన్న కొద్దిస్థలంలోనే నడిగడ్డ ప్రాంత వాసులందరికి సురక్షితమైన మంచినీటిని అందించేందుకు దాదాపు 3 వేల లీరట్ల సామార్థ్యంతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలు, సాయంత్రం 3 గంటల పాటు నీటి సరఫరా ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు అలాగే శిల్పాసేవా సమితి అధ్వర్యంలో గల్లి దావాఖాన ఏర్పాటుచేసి ఉచిత వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్ షాదిక్‌పాషా, కలాం బాష, సమ్మద్, తబ్రేజ్, మాజీ కౌన్సిలర్, కో-అప్షన్ సభ్యులు పగకండ్ల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఈరోడ్డు...సొగసు చూడతరమా... అంటున్న నివేదిత

డోన్, మార్చి 16, ప్రభాతవార్త : డోన్ పట్టణంలోని మెయిన్‌రోడ్లను మాత్రం చూపుతూ అభివృద్ధి చేసామని చెప్తే సరిపోతుందాయని కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, సుజాతమ్మల తనయ కోట్ల నివేదితమ్మ అన్నారు. వీదుల్లోని రోడ్లలో కలియతిరుగుతూ గుంతలమయమైన రోడ్డును, దానిపై పారిపోయే మురికి నీటిని చూపుతూ ఈ రోడ్ల సొగసు చూడతరమాయని ప్రశ్నించారు. పట్టణంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి నగర్, వైఎస్ నగర్‌లో నివేదితమ్మ శనివారం ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరంగా చేపట్టారు. అంతకుముందు విజయభాస్కర్‌రెడ్డి నగర్‌లో జనసేన నాయకులు బుక్‌స్టాల్ మల్లి ఆద్వర్యంలో ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లి భవిష్యత్ గ్యారెంటీ బ్రోచర్‌ను అందిస్తూ తన తండ్రి విజయాన్ని కాంక్షిస్తూ తమకు మద్దతు తెలుపాల్సిందిగా అభ్యర్థించారు. వీదుల్లోని రోడ్డును చూపుతూ మెయిన్‌రోడ్లు బాగుపరిచే అభివృద్ధి చేసామని చెప్తే సరిపోతుందాయని జనవాసాలు వుండే ప్రాంతాల్లోకూడా రోడ్లు వేయాల్సిన అవసరం లేదాయని అన్నారు. అక్కడ తిరిగేవాల్లు మాత్రమే మనుషులు, లేబర్‌కాలనీల్లో నివశించేవారు మనుషులుకారాయని అన్నారు.

బైబై జగన్ అంటూ నినాదాలు:ఎన్నికల కోడ్ షెడ్యూల్ విడుదలతో అమల్లోకి రావడంతో ప్రభుత్వం సుప్తచేతనావస్థలోకి వెళ్లినట్లుగా అధికారికంగా వెల్లడైందని దీంతో జగన్ పాలన ముగిసిపోయిందంటూ ఆనందం వ్యక్తంచేస్తూ నివేదితమ్మ ఆద్వర్యంలో పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బైబై జగన్ అంటూ ప్రభుత్వాన్ని ఇక సాగనంపుతున్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని వైకాపా పాలన నేటితో ముగిసిపోయిందని చెప్పారు. తమకు ఇంటింటివద్ద మంచి ఆదరణ లభిస్తుందని కోట్ల సూర్య గెలుపుకు ఢోకా లేదన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోట్రికె ఫణిరాజ్, పార్టీ నాయకులు మర్రి రమణ, చాటకొండ ఓంప్రకాష్, ఎరుకలిచెర్వు శివ, మర్రి మని, తోట మనోహర్, అజీష్, రవి, ఖాధీర్, కన్నపుకుంట దేశాయి విష్ణువర్ధన్, హర్షద్, గేట్ రాజు, జనసేన నాయకులు మల్లి, ఆలా మోహన్‌రెడ్డి, బిజెపి నాయకులు మహారాజ్, ఆర్మీ రామయ్య, టిడిపి నాయకులు బాష్యం శ్రీదర్, ఆటో వెంకటేష్, పార్టీ పట్టణ కార్యదర్శి డిష్ రఫి తదితరులు పాల్గొన్నారు.

తక్షణ బీమా సహాయం పంపిణీ

చాగలమర్రి,మార్చి16,ప్రభాతవార్త: చాగలమర్రి పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలోని మట్ట తిమ్మయ్య(32) ఈనెల 13న మృతి చెందాడు.బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10వేలు గ్రామ సర్పంచ్ తులశమ్మ,ఈవో నాగమణిలు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా చేసిన వారు సహజ మరణం చెందితే లక్ష రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు.అందులో భాగంగా తక్షణ ఆర్థిక సహాయం కింద రూ.10వేలు మృతుడి భార్య వరలక్ష్మికి అందజేసినట్లు వారు తెలిపారు.మిగిలిన మొత్తం వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,ఎంపిటిసి ఫయాజ్,వైసీపీ నాయకులు ఖాదర్ బాషా,షేక్షావలి,వెల్ఫేర్ అసిస్టెంట్ సుజాత,సచివాలయ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

బేతంచెర్ల,మార్చి16,ప్రభాతవార్త: మండల పరిధిలోని ముద్దవరం గ్రామానికి చెందిన పిక్కిలి ఆంజనేయులు అనే వ్యక్తికి రూ.3లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అందజేయడం జరిగింది.ఆంజనేయులు అనారోగ్యంతో వైద్య ఖర్చులకు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించి ఆర్థికంగా చితికిపోవడంతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ చొరవతో బాధితుడికి చెక్కును అందించినట్లు ఎంపిపి తెలిపారు.ఆయనతోపాటు కుమార్‌రెడ్డి,సర్పంచ్ చిన్న తిమ్మయ్య,తిమ్మగురుడు,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీయే రాజమార్గం...
; జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ

- లోక్ అదాలత్‌లో 83 కేసులు రాజీ....

ఆదోనిలీగల్, మార్చి16, ప్రభాతవార ; రాజీయే రాజమార్గమని జిల్లా రెండో అదనపు జడ్జి పి.జె.సుధ పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, మోటార్ యాక్సిడెంట్ కేసులు, ఐపీసీ కేసులు, మెయింటినెన్స్ కేసులు అన్ని కలిపి 83 కేసులు రాజీమార్గం ద్వారా సెటిల్‌మెంట్ అయినట్లు రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి పి.జె.సుధ తెలిపారు. సీనియర్ న్యాయవాదులు సి.గిరిధర్, సి.ఆనంద్, ఎం.వి.లోకేష్‌కుమార్, ఏజీపీ ఎస్.సంజనప్ప, ఎం.శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

బనగానపల్లె,మార్చి16,ప్రభాతవార్త: ఎస్సీ బాలికలు మరియు బీసీ బాలికల హాస్టల్ పదవ తరగతి విద్యార్థి నిలకు కీ.శే.లు కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎగ్జామ

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

ఆస్పరి,మార్చి 16,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందచేశారని, 2024ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పథకాలను అందించారని ఆలూరు వైసిపి ఇంచార్జ్ బూసినె విరుపాక్షి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నహోతూరు గ్రామంలో విరుపాక్షి పర్యటించారు. ముందుగా సర్పంచ్ హరికృష్ణ,ఎంపిటిసి మౌనిక,జెసిఎస్ మండల కన్వినర్ బసవరాజుల ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి డ్రమ్స్‌తో స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని రోమన్ క్యాథలిక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు అలాగే శ్రీ శివయోగి సిద్ధరామేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో గ్రామపురవీధుల గూండా పర్యటించి ప్రజలకు అభివాదం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని పాలించేవాడు మంచి గుణంతో ఉంటే రాష్ట్రం కూడా సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి కులమతాలకు అతీతంగా అందచేశారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికి మేలు జరిగితేనే జగన్‌కు మళ్లీ 2024లో ఓటు వేయాలన్నారు. జగన్ మళ్లీ సిఎం అయితే రాష్ట్రం మరింత అభివృద్ధి జరుగుతూ సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కావున ప్రతిఒక్కరు రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డిని,ఆలూరు నియోజకవర్గంలో తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ జిల్లా కన్వినర్ సురేంద్రరెడ్డి,జడ్‌పిటిసి దొరబాబు, సింగిల్‌విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్,ఆస్పరి,చిప్పగిరి మండల కన్వినర్లు పెద్దయ్య,మారయ్య,జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,మాజీ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డి,సీనియర్ నాయకులు దత్తాత్రేయ రెడ్డి,హలిగేర వెంకటరెడ్డి,సర్పంచ్‌లు నెల్లూరప్ప,వెంకటేష్,ఎంపిటిసిలు శ్రీరాములు,తిమ్మప్ప, నాయకులు పాండు,మసాల ప్రకాష్,యువరాజు,నాగేంద్ర,తలారి సూరి,రంగయ్య,నల్లారెడ్డి తదితరులున్నారు.

ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయండి

నంద్యాల, 16 మార్చి, ప్రభాతవార్త: టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో ఈనెల 17వ తేది ఆదివారం చిలకలూరిపేటలో నిర్వహించే ప్రజాగళం బహిరంగసభను విజయవంతం చేయాలని తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ.ఫిరోజ్ పిలుపునిచ్చారు. నంద్యాల పట్టణం పద్మావతినగర్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ప్రజాగళం బహిరంగ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. జనసేన పార్టీ సమన్వయకర్త యడవల్లి విశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఫిరోజ్ మాట్లాడుతూ ఏపీ రాజకీయాల్లో చారిత్రాత్మకంగా నిలిచిపోయేలా చిలకలూరిపేటలో నిర్వహించే ప్రజాగళం బహిరంగ సభకు నంద్యాల నియోజకవర్గం నుండి తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. వైసీపీ ప్రభుత్వ పాలన నుండి విముక్తి పొందడానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని తెదేపా, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో తెదేపా,జనసేన నాయకులు పిడతల సుధాకర్, పిచ్చికె నాగార్జున, పబ్బతి రవి, హరి, సందీప్, సాయి జయంత్, అమర్నాథ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సిఎంఎఫ్ ద్వారా 19 మంది లబ్దిదారులకు రూ.29.79 లక్షల చెక్కుల పంపిణి

నంద్యాల క్రైం, మార్చి 16, ప్రభాతవార్తః ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి శనివారం నంద్యాల నియోజకవర్గం సంబంధించి 19 మంది లబ్దిదారులకు రూ.29.79 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెలే్య శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి చేతుల మీదుగా చెక్కులను పంపిణి చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకం కింద వర్తించని వివిధ వ్యాధులతోల బాధపడుతున్న వారికి చికిత్స కొరకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థికసాయం అ ందించడం జరుగుతుందన్నారు. ము ఖ్యమంత్రికి, ఎమ్మెల్యే శిల్పాకు ప్రత్యేక ధన వ్యాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ మల్లి ఖార్జున వైసీపీ నాయకులు కానాల జగదీష్‌రెడ్డి, కొత్తపల్లి బాలవెంకటరెడ్డి, చింతకుంట్ల భాస్కర్‌రెడ్డి, పెద్దకొట్టాల శివనాగిరెడ్డి, దేవనగర్ బాష, రమేష్, చాబోలి మహేష్ తదితరలు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య కేసు నమోదు

బేతంచెర్ల, మార్చి 16, ప్రభాతవార్తః పట్టణంలోని సంజీవనగర్‌కు చెందిన బోయ మాధవి (28) అనే వివాహిత ఆత్మహత్య చేసుకుందని తల్లి బాలసుబ్బమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ శనివారం తెలిపారు. వివరాల మేరకు బోయ మాధవి భర్త బోయ మనోహార్ గత నాలుగు సంవత్సరాలుగా సంజీవనగర్‌లో జీవనం చేస్తున్నారు. కుటుంబ కలహాలతో భర్త అత్తమామలు వేధిస్తున్నారని విసుగు చెంది తన కూతరు గురువారం ఏవరులేని సమయంలో ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతిచెందిందని తల్లి ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులున్నారు. కేసు నమోదుచేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు చేరవేయండి

నంద్యాల, మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధిః సాధారణ ఎన్నికలు-2024 ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు చేరవేయాలని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు డిపిఆర్ఓను అదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సెంటర్‌ను, కమాండ్ కంట్రోల్ రూంను కంప్లంట్ తదితర విభాగాలను డిఆర్ఓ పద్మజలతో కలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించి సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియాకు చేరవేయాలన్నారు. ఎన్నికల మీడియా సెంటర్ 1952 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీచేసిన అభ్యర్థులు సమీప ప్రత్యర్థులపై గెలుపొందిన ఓట్ల వివరాలతో వున్న సమాచారాన్ని మీడియాకు ఇవ్వాలన్నారు. నంద్యాల పార్లమెంటు నియోజకవర్గంతో పాటు ఆళ్లగడ్డ, శ్రీశైలం , నందికోట్కూరు, బనగానపల్లె, డోన్ నియోజకవర్గాల్లో పోటీచేసే అభ్యర్థులు సమీప ప్రత్యర్థులపై గెలుపొందిన ఓట్ల వివరాలు నియోజకవర్గ మ్యాపుల్లో సంక్షిప్తమై ఉన్న పోలింగ్‌స్టేషన్ వివరాలు అందుబాటులో ఉన్నట్లు కలెక్టరు తెలిపారు.

దివ్యాంగులకు మాజీ ఎమ్మెల్యే బీసీ ఔదార్యం

బనగానపల్లెరూరల్,మార్చి16,ప్రభాతవార్త: బనగానపల్లె నియోజకవర్గంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గమంతటా చురుగ్గా తిరుగుతూ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.ఈ తరుణంలో నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న దివ్యాంగులు ట్రై సైకిళ్లులేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్వయంగా చూసిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి చలించిపోయారు.దీంతో వారికి ట్రైసైకిళ్లు ఇస్తామని హామీ ఇచ్చి తమ సొంత నిధులతో మూడు దశలుగా మొత్తం 22 ట్రైసైకిళ్లను అందజేసి తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.రాజకీయాలకు అతీతంగా పదవుల్లో ఉన్నా లేకున్నా ప్రతి నిత్యం తన నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి అలుపెరగని పోరాటం చేస్తున్న అపరభగీరథుడు,తమ సొంత నిధులతో ఎన్నో సేవ కార్యక్రమాలు చేపడుతూ ఇచ్చిన మాట ప్రకారం అభాగ్యులకు అండగా నిలబడుతున్న నిస్వార్థ ప్రజాసేవకుడిగా బనగానపల్లె ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి.తాజాగా బనగానపల్లె నియోజకవర్గంలోని దివా్యంగులకు భరోసాగా నిలిచి మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు మాజీ ఎమ్మెల్యే బీసీ.గత కొంత కాలంగా బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గమంతటా గ్రామ గ్రామనా విస్తృతంగా పర్యటించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పలువురు దివ్యాంగులు ట్రైసైకిళ్లులేక వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూసి చలించిపోయారు.వారికి తమ సొంత నిధులతో ట్రైసైకిళ్లు కొని ఇస్తానని జీవనోపాధికి తగిన సహాయం చేస్తానని మాట ఇచ్చారు.ఇందులో భాగంగానే కొద్ది రోజుల కిందట బనగానపల్లె పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తమ సొంత నిధులతో ట్రైసైకిళ్లను కొనుగోలుచేసి 12 మంది దివ్యాంగులకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఉచితంగా అందజేశారు.అలాగే శనివారం బనగానపల్లె టీడీపీ కార్యాలయం

నందు మూడవ విడతగా దివ్యాంగులకు మరో పది ట్రైసైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. మొత్తం మూడు విడతలుగా నియోజకవర్గంలోని దివ్యాంగులకు 22 ట్రైసైకిళ్లు ఉచితంగా పంపిణీ చేయడం విశేషం.అంతేకా కుండా దివ్యాంగులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బీసీ భరోసానిచ్చారు.తమ ఇబ్బందులను తెలుసుకుని ఉచితంగా ట్రైసైకిళ్లను అందించిన మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెండ్డికి దివ్యాంగులు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు.

సైకిల్‌పై సవారికి తాను సైతం సిద్ధమేనంటున్న తిక్కారెడ్డి..

కోసిగి, మార్చి 16, ప్రభాతవార్త : పార్టీ కష్టకాలంలో తెలుగుదేశం జెండాను మోసి, నాయకులను, కార్యకర్తల వెన్నెంటే ఉంటున్న మంత్రాలయం నియోజకవర్గ దేశం పార్టీ బాధ్యులు పాలకుర్తి తిక్కారెడ్డికే టికెట్ ఇవ్వాలంటూ నాయకులు, కార్యకర్తలు శనివారం పార్టీ మండల కన్వీనర్ జ్ఞానేష్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించి, కోసిగిలోని శ్రీ రేణుకా యల్లమాంబకు ప్రత్యేక పూజలు చేసారు..మంత్రాలయం నియోజక వర్గం టీడిపి టికెట్‌ను తిక్కారెడ్డికి కాక మాధవరం ఆకుల రామిరెడ్డి కుమారుడైన రాఘవేంద్రరెడ్డికి ఇవ్వడంతో సహించలేని తిక్కారెడ్డి వర్గీయులు గత రెండు రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టడంతో పాటు దిష్టిబొమ్మలను కూడా దగ్ధం చేసారు.. ఇందులో భాగంగా శనివారం నాలుగు మండలాల పార్టీ నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కోసిగికి కదలివచ్చి స్థానిక గాంధీనగర్ నుండి రేణుకా యల్లమాంబ దేవాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.. అనంతరం అధినేత చంద్రబాబు నాయుడు మనసు మార్చి మంత్రాలయం టికెట్‌ను తనకే ఇప్పించేలా చేయాలని టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలను చేపట్టారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పార్టీలోనే ఉంటూ కార్యకర్తలకు అండగా, నాయకులకు వెన్నంటి ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేసిన తిక్కారెడ్డికి కాకుండా మొన్న పార్టీలో చేరిన మాధవరం రాఘవేంద్రరెడ్డికి ఇవ్వడంతో నాలుగు మండలాల నాయకులు, పదవుల్లో ఉంటున్న వారు పార్టీకు రాజీనామాలు చేస్తామని, రాఘవేంద్రరెడ్డికి సహకరించమని తేల్చిచెప్పారు.. మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్‌పై పునరాలోచించి తిక్కారెడ్డికే టికెట్ ఇస్తే నియోజకవర్గంలో తిక్కారెడ్డిని పార్టీని గెలిపించుకుంటామన్నారు.. ఏది ఏమైనా తమ నేత తిక్కారెడ్డికే టికెట్ వచ్చేంత వరకు తమ ఆందోళనలు తప్పవని, ప్రాణత్యాగానైనా సిద్ధమేనని బాధను వ్యక్తం చేసారు.. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

10వ తరగతి పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు

నంద్యాల విద్య, మార్చి 16, ప్రభాతవార్తః ఈనెల 18 నుంచి 30వ తేది వరకు నిర్వహించే పరీక్షల్లో మాల్‌ప్రాక్టిస్‌కు అవకాశం లేకుండా పరీక్షల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టరు డా.కె శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో పది పరీక్షలపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ప్రశ్నాపత్రం ఎక్కడా లికేజి అయినా క్యూఆర్‌కోడ్ సహాయంతో బయటపడుతుందని ఎలాంటి పేపర్ లికేజి అయినా ఏ రూం నుండి వచ్చింది, ఏ విద్యార్థి నుండి వచ్చింది అన్న సమాచారం తెలుసుకోవచ్చన్నారు. 134 పరీక్షా కేంద్రల్లో 30,242 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోస్తుతో పాటు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పరీక్ష సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.45 వరకు నిర్వహిస్తారని విద్యార్థులు పరీక్షలకు ఒక గంట ముందుగానే 8.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిబంధనలు ఖచ్చితంగా పాలించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి పెన్ను, పెన్సిల్, ఎరేజరు, ఎగ్జామ్‌ప్యాడ్ తప్ప ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్లు, వాచీలు అనుమతించబడవన్నారు. 32 మంది అడిషనల్ డిపార్టుమెంటు అధికారులను, ఐదు ఫ్లయింగ్‌స్క్వాడ్ అధికారులు, 1750 మంది ఇన్విజిలెటర్లను నియమించామన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాసేందుకు అన్ని చర్యలు అధికారులు తీసుకోవాలని కలెక్టరు అదేశించారు.

టీ.. కాఫీలు.. తాగడమేనా... చదువు ఏమైనా చెప్పేదుందా?

నంద్యాల విద్య, మార్చి 16, ప్రభాతవార్తః పాఠశాలల్లో ఎలాంటి మౌలిక సదుపాయాలు లేకపోవడం విద్యార్థుల చదువుల్లో పురోగతి లేకపోవడం ఉపాధ్యాయులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని టీ, కాఫీలు తాగడం తప్పా విద్యార్థులకు చదువు చెప్పడంలో నాడు నేడు పనుల కింద ఎలాంటి మార్పు లేకపోవడంతో రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్‌ప్రకాష్ అధికారులపై, ప్రధానోపాధ్యాయులపై, ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నంద్యాల జిల్లాలోని పలు పాఠశాలలను మధ్యాహ్నభోజన పథకం తీరును అకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పట్టణంలోని నూనెపల్లెలోని పొట్టిశ్రీరాములు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను, ఎన్‌జిఓ కాలనీలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలను, చాపిరేవుల పాఠశాలను, గోస్పాడు మోడల్ స్కూల్, కానాలపల్లె పలు పాఠశాలలను అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రవీణ్ ప్రకాష్ అడుగుతున్న పలు ప్రశ్నలకు ప్రధానోపాధ్యాయురాలు, అధికారులు మౌనం పాటించడం విశేషం. జిల్లా విద్యాశాఖాధికారి సుధాకర్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ బ్రహ్మంపై, హెచ్ఎం రేణుఖాదేవిపై అసహనం వ్యక్తం చేస్తు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. కానాలపల్లెలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. చాపిరేవుల పాఠశాలలో మధ్యాహ్నోభోజనం తనిఖీ చేశారు. రుచికరమైన ఆహారపదార్థాలు ప్రభుత్వం నిర్దేశించిన మెను ప్రకారం వండాలని సూచించారు. ఈనెల 18 నుంచి జరిగే 10వ తరగతి పరీక్షల సంబంధించి విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. పరీక్షలు రాసే విధానాన్ని గురించి విద్యార్థుల్లో ఎటువంటి అందోళన చెందకుండా పరీక్షలు సక్రమంగా రాయాలని సూచించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు మరింత రాత పుస్తకాల్లో గుడ్రంగా రాయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలల్లో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి నాడు నేడు పనులు మందకోడిగా జరగడం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపాఠశాలలో విద్యాప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత పథకాలు, నోట్ పుస్తకాలు విద్యార్థులకు అందాయా లేదా అంటూ పరిశీలించారు. కార్యక్రమంలో కడప ఆర్జేడి వై రాఘవరెడ్డితో పాటు విద్యాశాఖకు సంబంధించిన అధికారులు డిప్యూటి డిఈఓ మహబూబ్ బేగ్, గోస్పాడు, నంద్యాల ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

పెట్నికోటలో వైఎస్సార్‌సీపీకి ఎదురుదెబ్బ

– మైనార్టీ నాయకుడు అబ్దుల్ ఖాదర్ టీడీపీ తీర్థం

కొలిమిగుండ్ల,మార్చి16,ప్రభాతవార్త: కొలిమిగుండ్ల మండలం పెట్నికోట గ్రామంలో అధికార వైఎస్సార్‌సీపీ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది.గ్రామానికి చెందిన ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్ ఖాదర్ కార్యకర్తలతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో అబ్దుల్ ఖాదర్‌తోపాటు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు.పెట్నికోట గ్రామ పంచాయతీ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డికి సొంత పంచాయతీ కావడం గమనార్హం.పార్టీలో చేరిన నాయకులకు,కార్యకర్తలకు అండగా ఉండి తగిన న్యాయం చేస్తామని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.పార్టీ అభివృద్ధి,కోసం వచ్చే ఎన్నికల్లో విజయం కోసం టీడీపీ నాయకులు,కార్యకర్తలు చిత్తశుద్ధితో కృషి చేయాలని బీసీ జనార్దన్‌రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో పెట్నికోట గ్రామానికి చెందిన కొలిమిగుండ్ల మండల తెలుగు యువత అధ్యక్షులు ఉసేన్‌రెడ్డి,పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల కోసం గ్రామీణస్థాయిలో గోదాములు..

– బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

మిడుతూరు, మార్చి16, ప్రభాతవార్త; ప్రతిక్షణం రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం ఆలోచించి వారికి ఏమి చేస్తే మేలు కలుగుతుందని అహర్నిశలు ఆలోచించే నిర్ణయాలు తీసుకునే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతుల సౌకర్యార్థం కోసం గ్రామీణస్థాయిలోనే గోదాములు ఏర్పాటు చేసి సంచలన నిర్ణయం తీసుకొని గోదాములు రైతులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందని ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మనన్‌బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. మండలంలోని చెరుకుచర్ల గ్రామానికి శనివారం బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ ధారా సుధీర్‌ను బాణసంచా పేలుస్తూ, పూలు వెదజల్లుతూ గ్రామంలోకి ఘనంగా స్వాగతం పలికారు. పీరుసాహెబ్‌పేట సహకార సొసైటీ పరిధిలో రూ.40 లక్షల నిధులతో చెరుకుచెర్ల గ్రామంలో నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్యం గోదామును సింగిల్‌విండో చైర్మన్ తమ్మిదల నాగతులసిరెడ్డి చేతులమీదుగా గోదామును ప్రారంభించేవిధంగా సిద్ధార్థరెడ్డి చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాటాల్డఉతూ మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో 7 గోదాములు మంజూరు కాగా వాటిలో ఇప్పటికే ఐదు పూర్తి అయ్యాయన్నారు. ముఖ్యంగా రైతులు గతంలో పంటలు పండించిన ధాన్యాన్ని నియోజకవర్గ కేంద్రం పరిధిలో ఏర్పాటు అయిన గోదాములకు తరలించే వారని, ఇందుకు రైతులు ఎంతో వ్యయ ప్రయాస పడేవారన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రతిక్షణం ఆలోచించే సీఎంజగన్ రైతులు తమ ధాన్యాన్ని అందుబాటులో నిల్వ చేసుకోవాలని ఉద్దేశ్యంతో గ్రామస్థాయిలో గోదాములను ఏర్పాటు చేసి రైతులకు ఎంతో మేలు కలిగేలా సీఎం గోదాములు ఏర్పాటు చేశాడన్నారు. ఈ గోదాములో 500 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం నిల్వ చేసుకోవచ్చన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులు పండించే పంటలకు నిల్వ చేసుకోవడానికి ఈ గోదాములు ఎంతో ఉపయోగపడతాయని సిద్ధార్థ చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పర్వత యుగంధర్‌రెడ్డి, ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ మరియమ్మ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తువ్వ చిన్నమల్లారెడ్డి, మండల వైకాపా కన్వీనర్ తువ్వా లోకేశ్వర్‌రెడ్డి, ఉప మండలాధ్యక్షుడు తుపాకుల నభిరసూల్, సర్పంచులు ఫణిభూషణరెడ్డి, రామచంద్రుడు, చంద్రశేఖర్‌రెడ్డి, మదర్‌సా, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, పుల్లారెడ్డి, దాసి కృష్ణారెడ్డి, తమ్మిదల చిన్నపుల్లారెడ్డి, మల్లు శివ నాగిరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాముడు, మండల జేసీఎస్ కన్వీనర్ రవికుమార్, గోపాలరెడ్డి, సొసైటీ సిబ్బంది మల్లి, సుమంత్, రఘు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌవరాన్ని నిలబెట్టిన త్యాగధనుడు

నంద్యాల క్రైం, మార్చి 16, ప్రభాతవార్తః తెలుగువారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానీయుడు, ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు జీవిత చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని సంజీవనగర్‌లోని ఏర్పాటు చేసిన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వీరితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టరు నెరవాటి శిరిషలు పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత కల్పించారన్నారు. నంద్యాల మున్సిపాలిటిలో ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన గంగిశెట్టి శ్రీదర్‌కు, వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్‌గా మేడా లక్ష్మయ్యకు, తాజాగా నెరవాటి శిరిషకు అవకాశం కల్పించారన్నారు.ఈకార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షులు అడ్డగాళ్ళ మల్లిఖార్జున, నెరవాటి రవి, బింగుమళ్ళ శ్యాంసుందర్‌గుప్తా, ఆంధ్ర మెడికల్ రమేష్, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు పర్సనల్ కిట్లు పంపిణి

నంద్యాల క్రైం, మార్చి 16, ప్రభాతవార్తః నంద్యాల జిల్లా జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, రెంటల్ మారుతీకుమార్, మేనేజింగ్ డైరెక్టరు కాత్యాయిని మెడికల్ అండ్ సర్జికల్ సెవెన్‌హిల్స్ అనుపత్రి సహకారంతో నంద్యాల ట్రాఫిక్ పోలీసులకు పర్సనల్ కిట్స్‌లను, టోపీలు, చలువ కళ్ళద్దాలు అందించారు. ట్రాఫిక్ పోలీసులకు ఎండాకాలంలో ట్రాఫిక్ పాయింట్‌లలో నిలబడి విధులు నిర్వహించడానికి కష్టంగా ఉంటుందని వారికి కొంత ఉపశమనాన్ని కలిగించేందుకు, ఎండా వేడిని తగ్గించేందుకు పర్సనల్ కిట్లను స్వచ్ఛందసేవా సంస్థల ద్వారా అందించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, పోలీసులు పాల్గొన్నారు.

వైసిపి ఎంఎల్‌ఏ అభ్యర్థిగా బాలనాగిరెడ్డి

మంత్రాలయం,మార్చి 16,ప్రభాతవార్త: మంత్రాలయం నియోజకవర్గ వైసిపి పార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థిగా వై.బాలనాగిరెడ్డిని వైసిపి అధిష్టానం శనివారం ఖరారు చేసింది.నియోజకవర్గం ఏర్పడిన నాటినుండి ఎంఎల్‌గా బాలనాగిరెడ్డే కొనసాగుతున్నారు.ఇప్పటికే నియోజకవర్గంలో మూడుసార్లు ఎంఎల్‌ఏగా విజయం సాధించిన బాలనాగిరెడ్డి నాలుగవసారి సైతం ఎంఎల్‌ఏగా పోటీ చేస్